విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

కొమ్మారెడ్డిలో ఘనంగా అంతర్జాతీయ హిందీ దినోత్సవం

విశాలాంధ్ర-బంటుమిల్లి: అంతర్జాతీయ హిందీ దినోత్సవాన్ని మంగళవారం కొమ్మారెడ్డి పాఠశాలలో డైరెక్టర్ కిషోర్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. తొలుత 6 నుండి 10 వ తరగతి విద్యార్థిని ,విద్యార్థులకు హిందీ వక్తృత్వ పోటీలు ,హిందీ దేశభక్తి గేయాలపై పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన వారికి బహుమతులన అందజేశారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లడుతూ, ఉద్యోగ అవకశాలు ,జీవనోపాధి కల్పించడానికి హిందీ ఉపకరిస్తుందని వివరించారు. వీ ఏడుకొండలు ,వి మాలతీ ,కె మాలతీ ,భగవతీ పాల్గొన్నారు.

వృత్తి విద్య తరగతుల పరిశీలన

విశాలాంధ్ర, కూచిపూడి: మొవ్వ శ్రీమండవ కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న అగ్రికల్చరల్ ఒకేషనల్ కోర్స్ తీరుతెన్నులను సమగ్ర శిక్ష అభియాన్ ఎంఐఎస్ జిల్లా కోఆర్డినేటర్ వరప్రసాద్ మంగళవారం పరిశీలించారు. 9,10 తరగతుల విద్యార్థులు కంప్యూటర్ ద్వారా అభ్యసించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిశీలించారు. ప్రధానోపాధ్యాయులు ఎన్. వెంకట శ్రీధర్ మాట్లాడుతూ, తమ పాఠశాలలో అగ్రికల్చరల్ ఇన్‌స్ట్రక్టర్ కపోవడంతో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐ.టి) ఇన్‌స్ట్రక్టర్ సునీత వ్యవసాయ సంబంధిత అంశాలు కూడా బోధిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ఏర్పాటుచేసిన స్టాలును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

ముగిసిన అర్ధ సంవత్సర పరీక్షలు

విశాలాంధ్ర, కూచిపూడి: ఈనెల 2,4వ తారీకుల నుంచి పాఠశాలలో ప్రారంభమైన అర్ధ సంవత్సరం (ఎస్.ఏ.-1) పరీక్షలు మంగళవారంతో ముగిశాయి. మొవ్వ మండలంలోని 72 ప్రభుత్వ, ప్రైవేట్ (గుర్తింపు పొందిన) పాఠశాలలో 1 నుంచి 10వ తరగతి వరకు 5,500 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. కూచిపూడి, పెదముత్తేవి ఓరియంటల్ హైస్కూలులలో సంస్కృతం ప్రధాన అంశంగా గల పాఠశాలల్లో అదనంగా రెండు పరీక్షా పేపర్లను రాశారు.

పీఆర్సీపై న్యాయబద్ధంగా వ్యవహరించాలి

విశాలాంధ్ర, కూచిపూడి: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు చెల్లించాల్సిన పి.ఆర్.సి పై న్యాయబద్ధంగా వ్యవహరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు పి రాము కోరారు.ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మొవ్వ (మొవ్వ, ఘంటసాల మండలాలు) యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం మొవ్వలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. డీఏ బకాయి, పీఆర్సీ బకాయి, జీపీఎఫ్ లోన్లు, మెడికల్ బిల్లు రీయింబర్స్‌మెంట్ జాప్యంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. సిపిఎస్ రద్దు పరచాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మొవ్వ యూనిట్ రూపొందించిన 2023 సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. కంచర్ల శివప్రసాద్,జిల్లా కార్యదర్శి టి ప్రసాదు, జిల్లా ఉపాధ్యక్షులు సీతారామయ్య, బి సురేష్ బాబు నాయక్, యూనిట్ కార్యదర్శి బి రవిశంకరకుమార్, కోశాధికారి సిహెచ్ వివిఎస్ నాగమణి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎస్.గౌతమ సురేష్ కృష్ణ, అసోసియేట్ ప్రెసిడెంట్ కేపీ నెహ్రూ, వివిధశాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

జియావుద్దీన్‌ను కలిసిన జమీల్ అహ్మద్

విశాలాంధ్ర-విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ సంక్షేమ శాఖ సలహాదారులు ఎస్ఎం జీయావుద్దీన్‌ను మంగళవారం గుంటూరులోని ఆయన కార్యాలయంలో నేషలిస్టు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం జాతీయ ఉపాధ్యక్షులు జమీల్ అహ్మద్ మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేయాలని కోరారు. మైనార్టీలకు అండగా ఎన్సీపీ ఉంటుందని చెప్పారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - గుడివాడ : స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే సంక్రాంతి సంబరాలను ఎన్టీఆర్ స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి పర్వతనేని ఆనంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సంక్రాంతి సంబరాలను వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. స్టేడియం కమిటీ సభ్యులు బొగ్గవరపు తిరుపతయ్య, జడ్జిలు రమ్యరెడ్డి, రజిని, ఎస్.వి.వి కుమారి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం జగన్‌కే సాధ్యం

విశాలాంధ్ర, అవనిగడ్డ : అభివృద్ధి, సంక్షేమం సీఎం జగన్‌కే సాధ్యం అని శాసన సభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. సింహాద్రి రమేష్ బాబు తనయుడు డైనమిక్ యువ నాయకుడు వికాస్ గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం 5 వ సచివాలయం పరిధిలో ఇంటింటికి వెళ్ళి సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. మన పిల్లల భవిష్యత్ బాగుండాలంటే జగన్‌మోహన్‌రెడ్డికే పట్టం కట్టాలన్నారు. ఎం.పి.పి తుంగల సుమతీ దేవి , జడ్.పి.టి.సి. చింతలపూడి లక్ష్మీనారాయణ, సర్పంచ్ ఉమా, మండల,పట్టణ పార్టీ అధ్యక్షులు రేపల్లె శ్రీనివాసరావు అన్నపరెడ్డి రామదాసు, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నజీర్ భాష, ఉపసర్పంచ్ గాజుల జయగోపాల్, బొప్పణ రమణ పాల్గొన్నారు.

సైకో పోవాలి... సైకిల్ రావాలి: వరల

విశాలాంధ్ర, పమిడిముక్కల : రాష్ట్రంలో నిరుపేదల సంక్షేమం అభివృద్ధి జరగాలంటే ప్రస్తుతం ఉన్న సైకో ప్రభుత్వం పోవాలని తెలుగుదేశం ప్రభుత్వం రావాలని పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ వరల కుమార్ రాజా అన్నారు. మంగళవారం కూడేరు గ్రామంలో రాష్ట్రానికి ఇదేమి కర్మ అనే కార్యక్రమం నిర్వహించారు. మాట్లాడుతూ ముఖ్యంగా యువత రైతులు మహిళలు వ్యాపార వర్గాలు ఉద్యోగస్తులు దేవర అసంతృప్తిగా ఉన్నారని వారందరూ మార్పు కోరుకుంటున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను ఎన్నో ఇబ్బందులు పెడుతున్నారని వైసిపి వాళ్ళకి తన గుణపాఠం చెబుతామని ధైర్యంగా ఉండాలని తెలిపారు. రాజులపాటి శ్రీనివాసరావు, సుబ్బయ్య, శ్రీనివాసరావు డి నాగరాజు, వెంకటరామయ్య , మాజీద్ రాజ, బాబి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

'ఉక్కు'ను కాపాడుకుందాం: తాతయ్య

విశాలాంధ్ర, మచిలీపట్నం: విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకోవడానికి ఏఐటీయూసీ సిద్ధంగా ఉందని సీపీఐ ఇన్‌చార్జ్ కార్యదర్శి తాడిపత్రి తాతయ్య పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఏఐటీయూసీ కౌన్సిల్ సమావేశం కరపాటి సత్యనారాయణ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన తాతయ్య మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కొంతమంది కార్పొరేట్‌లకు అమ్మేస్తున్నా రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం చోద్యం చూస్తోందని విమర్శించారు. ఈ నేపథ్యంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈనెల 25న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చౌక్ లో నిరాహార దీక్ష నిర్వహించాలని నిర్ణయించినట్టు చెప్పారు. సిపిఐ కార్యకర్తలు," ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని దీక్ష ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఏఐటీయూసీ బందరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి లింగం ఫిలిప్ మాట్లాడుతూ, అసంఘటితరంలో ప్రైవేటు, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఔట్సోర్సింగ్ కార్మికులను బేషరుతువుగా పర్మినెంట్ చేయాలని కోరారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ వై.ఈశ్వరరావు, ఆర్టీసీ రిటైర్డ్ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఓఎల్ రావు, ఆర్టీసీ పోర్టర్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

షరతుల్లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర -చల్లపల్లి: ప్రజాప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటున్న వైసీపీ వర్షాలకు పంట నష్టపోయి, ధాన్యం విక్రయాల్లో సమస్యలతో సతమతమవుతున్న రైతాంగానికి భరోసా ఇవ్వాలనీ, వారిలో ధైర్యం నింపాలని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మండలంలోని పాగోలులో మంగళవారం పర్యటించిన ఆయన ధాన్యం విక్రయాల్లో నెలకొన్న సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రకటనలు గొప్పగా ఉంటున్నా ఆచరణలో రైతులు ధాన్యం విక్రయంలో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. గతంలో టీడీపీ ప్రభుత్వం రంగుమారిన, మొలకెత్తిన ధాన్యాన్ని మద్ధతు ధరకే కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచిందని గుర్తు చేశారు. ధాన్యం కొనుగోలు మిల్లర్లకు అప్పగించటం కాకుండా షరతుల్లేకుండా మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సంచుల కొరత ఉంటే ఎలాగని ప్రశ్నించారు. ప్రభుత్వ విధానాల కారణంగా రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారనీ తెలిపారు. గొర్రెపాటి వెంకట రామకృష్ణ, కోటవిజయ రాధిక, తుమ్మల చౌదరిబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, రావి చిట్టి, షేక్ నబీఘోరి, బి.కనకదుర్గ, మేకా వెంకటేశ్వరరావు, లంకతోట మధు, మల్లంపల్లి శివరామకృష్ణ రైతులు పాల్గొన్నారు.

బాబు, పవన్ కలయికతో వైసీపీలో వణుకు: మండలి

రాష్ట్రంలో రాజకీయం అంతా చంద్రబాబు... పవన్ కళ్యాణ్ చుట్టూ తిరుగుతోందనీ, వారిద్దరి కలయికతో అధికారపార్టీ పెద్దలకు వణుకు పుడుతోందని మండలి బుద్ధప్రసాద్ విమర్శించారు. మీడియాతో మాట్లాడుతూ, మంత్రులకు రాష్ట్రంలో ప్రజాసమస్యలు కనిపించటం లేదనీ, కేవలం చంద్రబాబు.. పవన్ మాత్రమే కనిపిస్తున్నారనీ... వారిని విమర్శించటమే పనిగా పెట్టుకున్నారని తెలిపారు. విమర్శలను విడనాడి ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని హితవు పలికారు.

జగనన్న మంచి పనులే మళ్లీ గెలిపిస్తాయి

విశాలాంధ్ర- గూడూరు: కప్పలదొడ్డి గ్రామంలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ ఇంటింటికి వెళ్లి లబ్ధి పొందిన వివరాలు తెలియజేస్తు బుక్ లెట్స్ అందజేశారు.పేరి శెట్టి మల్లిఖార్జునరావు, అందే లక్ష్మీ కుమారి లబ్దిదారులకు ఓటిఎస్ కింద జగనన్న శాశ్వత గృహహక్కు పత్రాలు మంత్రి అందజేశారు. జగనన్న రూ.10 నుండి 15 లక్షల విలువ చేసే ఆస్తి మీ పేరుతో రిజిస్ట్రేషన్ చేసి మీకు గిఫ్టుగా ఇచ్చారని, పిల్లలకు వారసత్వ ఆస్తిగా ఇవ్వవచ్చు అని అన్నారు. సీఎం మంచి పనులే తిరిగి అధికారంలోకి తెస్తాయన్నారు. వీధిలో విద్యుత్ స్థంబాలు వేయించాలని, డ్రైనేజీలు నిర్మించాలని మంత్రి దృష్టికి వచ్చిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.అంగన్వాడీ కేంద్రాన్ని మంత్రి సందర్శించి చిన్నారులతో కొద్ది సేపు ముచ్చటించారు. వృద్ధులను పలకరించి పింఛన్లు అందుతున్నాయా అని ఆరా తీశారు. తన రేషన్ కార్డుపై కొడుకు చేనేత పింఛన్ తీసుకుంటున్న కారణంగా తమకు పింఛన్ మంజూరు కాలేదని ఓ వృద్ధురాలు తన కొడుగు సచివాలయం ఉద్యోగి అయినందున పింఛన్ రాలేదని మరో వృద్ధురాలు మంత్రి దృష్టికి తీసుకురాగా వీరి రేషన్ కార్డులు స్ప్లిట్ చేసి సెంచన్ మంజూరుకు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. జలజీవన్ మిషన్ క్రింద 95 లక్షలు మంజూరు అయ్యాయని, టెండర్లు పూర్తికాగానే పనులు ప్రారంభించి గ్రామంలో 462 కుళాయి కనెక్షన్లు త్వరలో అందజేయడం జరుగుతుందన్నారు. ఎంపీడీవో డి. సుబ్బారావు. ఇవో ఆర్ డి రజావుల్లా, హౌసింగ్ డీ ఈ ఎ.శ్రీనివాసరావు, అగ్రికల్చరల్ ఏవో హెబ్సిభా మంత్రి వెంట ఉన్నారు. సంగ మధుసూధనరావు, యక్కల మాధవి నాగరాజు,కారుమంచి కామేశ్వరరావు, కుటుంబ రావు, పిచ్చుక గంగాధర రావు, గౌరిపర్తి రవి, మోటేపల్లి రత్నాకరరావు, తేజోవతి తలుపుల వెంకట కృష్ణారావు, లింగం సులోచన పాల్గొన్నారు.

యువశక్తి బహిరంగ సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - గుడివాడ : జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే యువశక్తి భారీ బహిరంగ సభను జన నాయకులు జయప్రదం చేయాలని జనసేన పార్టీ ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్ పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానిక జనసేన కార్యలయలంలో బహిరంగ సభకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ నెల 12న శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో నిర్వహించే యువశక్తి భారీ బహిరంగ సభకు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొదమల గంగాధర్, నాయకులు మజ్జి శ్రీనివాస్, సాయిని రాజేష్, వేమూరు త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఇదేం ఖర్మ రాష్టానికి...



విశాలాంధ్ర-గన్నవరం: ఉంగుటూరు మండలం చాగంటి పాడు గ్రామంలో మంగళవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ మండల అధ్యక్షులు డాక్టర్ అరుమాళ్ళ వెంకటకృష్ణా రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు, ఉంగుటూరు మండల తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి జంపా నాగ రమేష్, పసుపులేటి కిషోర్ గారు, సోమిశెట్టి లక్ష్మణస్వామి, జంపా సాంబశివరావు, జంపా కబీరుదాసు, ఎర్రంశెట్టి శ్రీనివాసరావు, జంపా వెంకటేశ్వరరావు, జంపా రాంబాబు, కళ్యాణం శేషగిరిరావు మరియు గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వెంకన్న ఆలయ పరిశీలన

విశాలాంధ్ర, అవనిగడ్డ : మండల పరిధిలోని పులిగడ్డ వెంకటేశ్వర స్వామి దేవస్థానం స్లాబ్‌ను దేవాదాయ శాఖ ఇంజనీరింగ్ విభాగం డి.ఇ. రాజు , ఎఇ నాగేంద్ర కుమార్, స్తపతి సతీష్ మంగళ వారం పరిశీలించారు. వర్షాకాలంలో స్లాబ్ నుండి వర్షపు నీరు పడటంతో దేవాలయ అధికారి పి.సీతారామయ్య, ఆవరణలో మొండిగోడలతో దర్శనమిస్తున్న ప్రాంతాన్ని, నిరుపయోగంగా ఉన్న రూమ్‌లను పరిశీలించారు. క్షౌరశాలకు, వంట షెడ్లుగా వినియోగించుకోవాని సూచించారు. అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చీకటి జీవో రద్దు చేయాలి

విశాలాంధ్ర, గుడ్లవల్లేరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన చీకటి జీవో నెంబరువన్ ను వెంటనే రద్దు చేయాలని సి.ఐ.టి.యు. జిల్లా నాయకుడు బి.వి.శ్రీనివాసరావు మంగళవారం డిమాండ్ చేశారు. మీడియాతో మంగళవారం ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తేవటంలో ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు ప్రధాన పాత్రను పోషిస్తాయనీ, వారిగళం నొక్కేందుకు దోహదపడే జీవోను అమలు చేయాలనుకోవటం అమానుషమన్నారు. ఓ వైపు సీఎం జగన్ పర్యటిస్తున్న చోట అధికార పక్షానికి చెందిన నాయకులు, పార్టీశ్రేణులు, కార్యకర్తలు ప్రదర్శనలతో పాటు బహిరంగ సభలలో పాల్గొంటున్న విషయాన్ని విస్మరించి మరొ వైపు ప్రదర్శనలు, బహిరంగ సభలు జరునుకునే అవకాశాన్ని ప్రతిపక్షాలకు లేకుండా చేయటం చట్టవిరుద్ధం కాదా అని ఆయన ప్రశ్నించారు.

నేటి నుంచి ఎండ్లబండ లాగుడు పోటీలు



విశాలాంధ్ర - గుడివాడ : ఎన్‌టిఆర్ టు వైఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేది నుండి 15వ తేదీ వరకు ఐదు రోజుల పాటు నిర్వహించే జాతీయస్థాయి ఎడ్ల బండలాగుడు ప్రదర్శనను ప్రజలు జయప్రదం చేయాలని వైసిపి పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను తెలిపారు. మంగళవారం స్థానిక లింగవరం రోడ్డులోని కే కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో అయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని), అయన సోదరుడు చిన్నిల సహకారంతో ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఎడ్ల బండలాగుడు ప్రదర్శనను ప్రజలు జయప్రదం చేయాలన్నారు. ఎమ్మెల్యే పేర్ని నాని ఈ పోటిలను ప్రారంభిస్తారన్నారు. పేయ్యల ఆదాం, మట్టా జాన్‌విక్టర్, పాలేటి చంటి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌వీఎల్‌లో అంబరాన్నంటిన

సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర, అవనిగడ్డ : ఎస్.వి.ఎల్ విద్యా సంస్థలలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. విద్యా సంస్థ డైరెక్టర్ దుట్టా ఉమా మహేశ్వరరావు ఆధ్వర్యంలో గత 5 రోజులుగా సంక్రాంతి సంబరాలలో భాగంగా పలు కార్యక్రమాలను , క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు. మంగళవారం శాసన సభ్యులు సింహాద్రి రమేష్ బాబు, సింహాద్రి వికాస్ విద్యార్థులతో కలిసి పాలుపొంగలు నిర్వహించి భోగి మంటలు కోడి పందాలు, జానపద నృత్యాలు, కేరింతలతో ఉత్సాహంగా గడిపి, ఆహుతలను అలరింప చేశారు. రంగవల్లుల పోటీలలో విజేతలకు బహుమతులను అందచేశారు. నియోజకవర్గ ప్రజలకు భోగభాగ్యాలను, సుఖసంతోషాలను అందించాలంటూ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గౌరుముచ్చు ఉమా, జడ్.పి.టి.సి చింతలపూడి లక్ష్మీ నారాయణ, డి.ఎస్.పి. మహబూబ్ భాష, కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొని సాంప్రదాయ దుస్తులలో, పాంప్రదాయ వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన జానపద నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ఈ గండి పూడ్చేది ఎవరు?

విశాలాంధ్ర, అవనిగడ్డ : పులిగడ్డ అవనిగడ్డ లంక భూముల నుండి ఏర్పడిన రహదారిలో గతంలో వచ్చిన వరదలకు బారీ స్ధాయిలో ఏర్పడిన గండిని నేటి వరకు పూడ్చకపోవడంతో రైతులు ఉత్పత్తులను చేర్చుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. పులిగడ్డ పల్లిపాలెం సమీపంలోని సాయిబాబ పొలం దగ్గరలో గతంలో వచ్చిన వరదలకు బారీ గండి పడగా 2 పర్యాయాలు యుద్ధ ప్రాతిపదికన పూడ్చి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేశారు. అయితే 2021 లో వచ్చిన వరదలకు మరళా అదే ప్రాంతంలో గండి ఏర్పడడంతో గడిచిన 2 సంవత్సరాలలో గండిని అధికారులు కానీ, ప్రజా ప్రతినిధులు కానీ పట్టించుకోకపోవడంతో అ ప్రాంత రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు వెంటనే స్పందించిఈ గండిని పూడ్చి రైతులకు రవాణా సౌకర్యం కల్పించాలని ఆ ప్రాంత రైతులు కోరుతున్నారు.

వ్యక్తిగత దూషణలు మానుకోవాలి

విశాలాంధ్ర-కోడూరు : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై వై.సి.పి నేతలు వ్యక్తిగత దూషణలు మానుకోవాలి ఆ పార్టీ మండల అధ్యక్షులు మర్రే గంగయ్య హితవుపలికారు. గుంటూరు, కందుకూరు లలో జరిగిన సంఘటలపై పరామర్శించటానికి చంద్రబాబు ఇంటికి వెళితే ఉలిక్కిపడ్డ వై.సి.పి నేతలు చేసిది లేక పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగత దూషణలు చేస్తున్నారు అని అన్నారు. ప్రతిపక్షాల గొంతునొక్కెందుకే జీవో నెం.1 ప్రభుత్వం తీసుకొచ్చింది, అని దీనిని రద్దు చేయాలి అన్నారు. కనగాల వెంకటేశ్వరరావు,కోట వెంకట రాంబాబు,బాసు శివ ప్రసాద్, పూషడపు శ్రీనివాసరావు,ఆలుమూడి సురేష్,తిరుపతి నవీన్ పాల్గొన్నారు.

మంచు కురిసే వేళలో...

విశాలాంధ్ర, పమిడిముక్కల: మండలంలో రాత్రి ఉష్ణోగ్రతలు పూర్తిగా పడిపోవడంతో ప్రజలు చలి పులికి గజగజ వణికిపోతున్నారు. సాయంత్రం ఐదు గంటలైతే చాలు పొగ మంచు కమ్మేయడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. ఉదయం 10 గంటలైనా చలి తగ్గకపోవడంతో ఇంటి నుంచి బయటకు రావాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. వ్యవసాయ కూలీలు, విద్యార్థులు, వృద్ధుల పరిస్థితి ఘోరంగా ఉంది. పొగ మంచుతో రోడ్డు కనబడక వాహనదారులు లైట్లు వేసుకుని మరీ ప్రయాణిస్తున్నారు. పొలాలు మంచు దుప్పటిలా మారాయి.

ఆశ్రయమిచ్చి... ప్రయోజకురాలిని చేసి...

విశాలాంధ్ర - చల్లపల్లి: నాలుగేళ్ల ప్రాయంలో తండ్రిని కోల్పోయిన చిన్నారికి తన అనాధ శరణాలయంలో ఆశ్రయం కల్పించి, ప్రయోజకురాలిని చేయటంతోపాటు ఉద్యోగికి ఇచ్చి ఘనంగా వివాహం జరిపిపారు ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ డైరెక్టర్ వేములపల్లి సురేష్ దంపతులు. పురిటిగడ్డలో ఐవీఎం హోం నడుపుతున్న సురేష్... మోపిదేవికి చెందిన దోనవల్లి గీత నాలుగో ఏట తండ్రిని కోల్పోవటంతో తల్లి... సోదరుడితో కలిసి హోంలో చేరింది. 17 సంవత్సరాలపాటు పిల్లల సంరక్షణ బాధ్యతలు చూసిన సురేష్ దంపతులు గీతను బీ.టెక్ వరకూ చదివించి హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్న జగదీష్ ప్రసాద్‌తో మంగళవారం అంగరంగ వైభవంగా వివాహం జరిపించారు. ప్రతి ఒక్కరూ ఐవీఎం డైరెక్టర్ సురేష్, రోజా దంపతులను అభినందించారు.

టెన్నిస్ సింగిల్స్ విజేత డీసీఎం రాజేంద్రప్రసాద్

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : సౌత్ సెంట్రల్ రైల్వే ఆఫీసర్స్ స్పోర్ట్స్ మీట్ టెన్నిస్ సింగిల్స్ టోర్నమెంట్‌లో డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కె రాజేంద్ర ప్రసాద్ ప్రథమ స్థానంలో నిలిచారు.ఈనెల 6 నుండి 8 వరకు సికింద్రాబాద్‌లో జరిగిన ఎస్సీ రైల్వే ఆఫీసర్స్ స్పోర్ట్స్ మీట్‌లో టెన్నిస్ సింగిల్స్ టోర్నమెంట్‌లో గుంతకల్ డివిజన్‌లో డిసిఎంగా విధులు నిర్వహిస్తున్న కె రాజేంద్ర ప్రసాద్ విజేతగా నిలిచారు.హైదారాబాద్ డివిజన్‌లో విధులు నిర్వమిస్తున్న ఎపిఒ ఎస్.కె.పీర్బాబు రన్నరప్ బహుమతిని గెలుచుకున్నారు. టెన్నిస్ డబుల్స్ టోర్నమెంట్‌లో డివిజనల్ ఆఫీసర్లు డిఇఎన్ పివిఎన్ నాయుడు,డిఎఫ్ఎం సుధాకర్ విజయవాడ స్పోర్ట్స్ మీట్‌లో రన్నరప్ బహుమతిని గెలుచుకున్నారు.విజేతలకు రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధినిర్వహణతో పాటు ఆటలు కుడా ఎంతో అవసరం అప్పుడే ఉత్సాహంగా పని చేయవచ్చు అన్నారు.

అర్ధరాత్రి ఇంటిని కూల్చి... దాడి చేశారు

పోలీసులకు మహిళ ఫిర్యాదు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైమ్): ఆర్ధరాత్రి జేసీబీ సహాయంతో సుమారు 15 మంది యువకులు తమ ఇంటిని కూల్చేశారని ఓ మహిళా భవానీపురం పోలీసులకు ఫిర్యాదు చేసింది. భవానీపురం వెలంపల్లి కాలనీకి చెందిన కొడాలి చంద్రంకు శ్రయాస్ ఆర్థో హాస్పటల్ వెనుక భాగంలో 100 గజాల స్ధలం ఉంది. అందులో రేకులతో ఇంటిని నిర్మించుకున్నారు. అదే ప్రాంతానికి చెందిన కరీముల్లా ఈనెల 9వతేదీన ఆర్థరాత్రి జేసీబీ సహాయంతో సుమారు 15 మంది యువకులతో కలిసి తమ ఇంటిని కూల్చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సమాచారం తెలిసిన చంద్రం తన భర్త లక్ష్మీ నరసయ్యతో ఇంటి వద్దకు చేరుకున్నారు. అక్కడే ఉన్న కొంత మంది వారిపై దాడి చేశారు. ఈ దాడిలో భార్యభర్తలకు స్వల్పగాయాలయ్యాయి.

ఫిర్యాదు అందింది...ఎస్సై ప్రసాద్

చంద్రం అనే మహిళా తమ ఇంటిని ఆర్ధరాత్రి కూల్చేశారని ఫిర్యాదు చేశారు. అలాగే కొంత మంది దాడి చేశారని చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తాం.

అరకేజీ గంజాయి స్వాధీనం

విశాలాంధ్ర-విజయవాడ (క్రైమ్): అనుమానాస్పదంగా ఉన్న ఓ యువకుడిని మాచవరం ఎస్సీ హెడ్ కానిస్టేబుల్ శ్రీను విధి నిర్వహణలో పట్టుకున్నారు. అతడిని తనిఖీ చేయగా అరకేజీ గంజాయి దొరికింది. మాచవరం బ్లూగార్డ్స్ కు సమాచారం అందించారు. మారుతి నగర్‌కు చెందిన పడాల మణికంఠ(20) మారుతి నగర్ మసీదు వీధిలో అనుమానాస్పదంగా ఇద్దరు యువకులు తిరుగుతున్నారని ఎస్సీ హెడ్ కానిస్టేబుల్ శ్రీను గమనించారు. ఒక యుకుడిని పట్టుకోగ మరో యువకుడు పరారైయ్యాడు. అదుపులోకి తీసుకున్న యువకుడిని మాచవరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మరో యువకుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

సర్వే చేసి.. చదును చేయండి

విశాలాంధ్ర, అవనిగడ్డ : వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన లంకభూమిని దేవాదాయ శాఖ ఇంజనీరింగ్ విభాగం అధికారులు పరిశీలించారు. వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన లంకభూమిని పులిగడ్డలో మంగళవారం దేవాదాయ కార్యనిర్వాహణధికారి పి సీతారామయ్య సమక్షంలో పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రస్తుతం లంక భూమిలో మినుమ పంట సాగులో ఉండుట వలన సాగు అయిన అనంతరం పూర్తి స్ధాయిలో సర్వే చేసి హద్దులు తెలుపుతూ రాళ్ళను పాతి పంటకు అనువుగా ఉండేలా చదును చేయాలని సూచించారు. దేవాలయ భూమిని సింహాద్రి వెంకటేశ్వరరావు గతంలో పాడుకొనగా పంట వేసి ఉండటంతో పంట అయిన తదుపరి సర్వే చేసి మట్టిని పూర్తి స్ధాయిలో చదును చేయాలన్నారు. రేపల్లె శ్రీనివాసరావు, పంచాయితీ వార్డు సభ్యులు బీసాబత్తిన వంశీ, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించండి

విశాలాంధ్ర- అవనిగడ్డ: అంగన్‌వాడీలో మౌలిక వసతులు కల్పించాలని అంగన్‌వాడీ వర్కర్స్ వెల్ఫేర్ యూనియన్ సి.ఐ.టి. యు ఆధ్వర్యంలో తహశీర్దార్ శివరామకృష్ణకు పలు డిమాండ్స్ కలిగిన వినతిపత్రం అందచేశారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం 26000 రూపాయిలు ఇవ్వాలని వై.యస్.ఆర్. సంపూర్ణ పోషణ మెనూ చార్జీ పెంచి గ్యాస్ ను ప్రభుత్వమే సరఫరా చేయాలని సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్ డ్యూటీ అమలు చేయాలని రిటైర్‌మెంట్ బెనిఫిట్ 5 లక్షలు ఇవ్వాలని వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని కోరారు.

ఫేస్ యాప్ రద్దు చేయాలని, వేధింపులు ఆపాలని, లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారం సరఫరా చేయాలని, ఆయిల్, కందిపప్పు క్వాలిటీ పెంచాలనీ, సమానంగా వేతనాలు ఇవ్వాలని, జి.వో నెం 1 రద్దు చేయాలని వినతీపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు నాయకురాలు అన్నపరెడ్డి నాగమణితో పాటు పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

టీడీపీతోనే ప్రజల జీవితాల్లో మార్పు

విశాలాంధ్ర -పెనుగంచిప్రోలు : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే ప్రజల జీవితాలలో మార్పులు వచ్చాయని ఆ పార్టీ తోటచర్ల గ్రామ అధ్యక్షులు వేముల వెంకటేశ్వరరావు అన్నారు. తోటచర్లలో ఎన్టీఆర్ తొలిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి 40 ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని ఎస్సీ కాలనీలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. వేముల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అని ఎన్టీఆర్ తెలుగువాడి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడని ఈ సందర్భంగా కొనియాడారు. అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎర్రకాల్వ ప్రక్షాళనకు శ్రీకారం



విశాలాంధ్ర - జగ్గయ్యపేట: స్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయభాను ఆదేశాలతో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర సూచనలతో ఎర్రకాలువలో పేరుకుపోయిన గుర్రపుడెక్క , పూడిక తీత పనులకు శ్రీకారం చుట్టారు. ఎర్రకాలువ లో నీరు నిల్వ వుండటం వలన దోమలు పెరిగి ప్రజలు పడుతున్న ఇబ్బంది తెలుసుకున్న అధికారులు జేసీబీతో ఎర్రకాలువను అభివృద్ధి పరిచారు.మున్సిపల్ కమీషనర్ శివ కోటేశ్వరరావు,ఎ ఈ హనుమంతురావు,వైస్ చైర్మన్ ప్రభాకర్, కౌన్సిలర్ రోషయ్య పాల్గొన్నారు.

కిడ్నీ సమస్య పరిష్కారానికి ఎంపీ చొరవ



విశాలాంధ్ర- ఎ కొండూరు: మండలంలో కిడ్నీ సమస్య పరిష్కరించేందుకు ఎంపీ కేశినేని నాని చొరవ అభినందనీయమని ఎన్టీఆర్ జిల్లా పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి వాసం మునియ్య అన్నారు. ఎంపీ నిధులతో డయాలసిస్ యూనిట్ , ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేస్తానని ప్రకటించడం హర్షనీయమన్నారు. కిడ్నీ బాధితులు పిట్టల్లా రాలిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని.. ఇటీవల వైద్య శాఖ మంత్రి విడదల రజిని, అధికారులు పర్యటించి హామీలు ఇవ్వడం తప్ప అవి అమలు కాలేదన్నారు. డయాలసిస్ యూనిట్ కోసం రూ.37 లక్షలు ఇస్తానని ప్రకటించినందుకు ఆయనకు ధన్యవాధాలు తెలిపారు. అజ్మీర ప్రసాద్ నాయక్ , వనపర్ల డేవిడ్ రాజ్, మలమంటి ఏలియా బాబు పాల్గొన్నారు.

'ఫినో పేమెంట్స్' వడ్డీ రేటు 5 శాతానికి పెంపు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఫినో పేమెంట్స్ బ్యాంక్ రూ . 1 లక్ష కంటే ఎక్కువ మొత్తానికి సంవత్సరానికి 5 శాతం పొదుపు వడ్డీని ప్రకటించింది . బ్యాలెన్స్‌తో సంబంధం లేకుండా అంతకు ముందు ఏడాదికి 2.75 శాతం ఉంది. వడ్డీ పెంపుతో పాటు , కస్టమర్లు తమ బ్యాలెన్సు పై నెలవారీ వడ్డీ చెల్లింపులను కూడా పొందుతారు . కొత్త వడ్డీ రేటు ఈ నెల నుండి అమలులోకి వస్తుంది. బ్యాంక్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మేజర్ ఆశిష్ అహూజా మాట్లాడుతూ, " ప్రస్తుత 60 లక్షల మంది కస్టమర్లతో పాటు ప్రతి నెల మాతో అనుబంధం కలిగి ఉన్న 2.5 లక్షల మందికి పైగా ప్రయోజనం చేకూర్చే విధంగా వడ్డీ రేటు పెంపును ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. విస్తృత నెట్వర్క్ తో కస్టమర్లకు ఇంటి వద్దకే బ్యాంకింగ్ సేవలను అందిస్తోందన్నారు.

వెయిట్, పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పేట విద్యార్థినుల ప్రతిభ

విశాలాంధ్ర - జగ్గయ్యపేట: స్థానిక జే ఆర్ సి-విశ్వభారతి డిగ్రీ కాలేజ్ లో బీ. ఎస్సీ కంప్యూటర్స్ మొదటి సంవత్సరం చదువుతున్న గంటా సింధు, గంటా సంధ్య శ్రీ లు కృష్ణా యూనివర్సిటీ స్థాయి గర్ల్స్ వెయిట్ లిఫ్టింగ్ ,పవర్ లిఫ్టింగ్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచారు. గంటా సింధు 55 కేజీల విభాగంలో పవర్ లిఫ్టింగ్ లో యూనివర్సిటీ స్థాయి ద్వితీయ స్థానం, వెయిట్ లిఫ్టింగ్ లో కూడా ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. గంటా సంధ్యశ్రీ 47 కేజీల విభాగంలో వెయిట్ లిఫ్టింగ్ లో ద్వితీయ స్థానం,పవర్ లిఫ్టింగ్ లో తృతీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. వీరిని కళాశాల యాజమాన్యం చైర్మన్ రంగాపురం నరసింహారావు, సెక్రెటరీ, కరెస్పాండంట్ పెనుగొండ వెంకట రాజీవ్, ప్రిన్సిపాల్స్ జె. వెంకటేశ్వర్లు(అబ్బులు),కె. నాగ రమేష్, విశ్వభారతి డైరెక్టర్లు జె. తిరుపతి రావు, వి. వి. ఎల్. నారాయణరావు అభినందించారు. భవిష్యత్‌లో జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనే విధంగా ప్రాక్టీస్ ఇస్తున్నట్లు కోచ్ వెంకటేశ్వర్లు తెలిపారు.

కత్తితో బెదిరించి దోపిడీ

విశాలాంధ్ర-విజయవాడ (క్రైమ్): కత్తితో బెదిరించి నిలువు దోపీడీ చేసిన ఘటన పటమట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రామవరప్పాడులోని సాయి ప్రసాద్ రెసిడెన్సీకి చెందిన కసూర్తి నాగ శ్రీదేవి(36) మూడవ అంతస్తులో నివాసముంటున్నారు. ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తి ఇంట్లో చొరబడి కత్తితో బెదిరించి బీరువాలో ఉన్న సుమారు 3కాసుల బంగారం అభరణాలు దోచుకున్నాడు. బాధితురాలు కంట్రోల్ రూమ్‌కు కాల్ చేయగా సెంట్రల్ ఏసీపీ ఖాదర్‌బాషా, పటమట సీఐ కాశీవిశ్వనాథ్‌లు ఘటన స్థలాన్ని చేరుకుని పరిశీలించారు. బాధితురాలు మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

పాతపాడులో గడ్డివామి దగ్ధం



విశాలాంధ్ర-విజయవాడ(క్రైమ్): విజయవాడ రూరల్ పాతపాడు మార్గంలో గడ్డివాము తగలబడింది. ఈ ఘటన విజయవాడ పాయకాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సుమారు 4ఎకరాల గడ్డివాము ప్రమాదవశాత్తు తగలబడంతో గ్రామస్తులు అగ్నిప్రమాక సిబ్బందికి సమాచారం అందించారు. పాయకాపురం పోలీసులు, అగ్నిప్రమాక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటన పై పూర్తి వివరాలు తెలియాల్సివుంది.

26వ రోజుకు రిలే దీక్షలు



విశాలాంధ్ర-వీరులపాడు: మండల కేంద్రాన్ని వీరులపాడులోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న రిలే దీక్షలు మంగళవారం 26వ రోజుకు చేరాయి. దీక్షలో గుండి మెడ నరసింహారావు,గుండి మెడ రాఘవేంద్ర ప్రసాద్, గుండి మెడ శ్రీనివాసాచారి,పులిపాటి యోగేశ్వర ప్రసాద్,రాఘవరపు రామారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రం తరలింపు నిర్ణయం ప్రభుత్వం వెనక్కి తీసుకునే వరకు తమ నిరసనను రోజు రోజుకి ఉధృతం చేస్తామని అన్నారు. వివిధ గ్రామాల ప్రజలు దీక్షకు సంఘీభావం తెలిపారు.

కలెక్టర్‌ను కలిసిన వైస్ ఛాన్సలర్ శ్యాంప్రసాద్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : డాక్టర్ వైఎస్సార్ హెల్త్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పీ.శ్యాంప్రసాద్ మంగళవారం జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన రచించిన ఏ మాస్టర్ సర్జన్ ఇన్ లవ్ విత్ హ్యూమానిటీ పుస్తకాన్ని కలెక్టర్‌కు అందజేశారు.

సమస్యలు పరిష్కరించండి
108 ఉద్యోగుల నిరసన దీక్ష

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : 108 ఉద్యోగులకు ముఖ్యమంత్రి గతంలో ఇచ్చిన హామీ మేరకు అప్కాస్‌లో చేర్చి ఇతర సమస్యలను పరిష్కరించాలని లేకుంటే ఈనెల 15 తరువాత ఏ క్షణంలో అయినా సమ్మెకు వెళ్ళతామని ఏపి 108 సర్వీసెస్ కాంట్రక్టు ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.మహేష్,జనరల్ సెక్రటరీ కె.వి.వి. నరసింహారావు హెచ్చరించారు. మంగళవారం ధర్నాచౌక్ వద్ద 108 ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3500 మంది పని చేస్తున్నామని అందులో ఈఎమ్‌టి,పైలెట్‌లను వైద్య ఆరోగ్యశాఖలో ఉద్యోగులుగా గుర్తించాలని ఎంతో కాలంగా కోరుతున్నామన్నారు. విద్యార్హత ప్రమాణాలు ఉన్న ఉద్యోగులకు సర్వీసును బట్టి వెయిటేజ్ మార్కులు ఇవ్వాలన్నారు. ప్రతి ఎఎమ్‌టిలకు నెలకు రూ.30,000 లు,పైలెట్‌లకు రూ.28,000 చెల్లించాలన్నారు. అరబిందో ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ సంస్థ వచ్చిన తర్వాత అక్రమంగా వివిధ కారణాలతో విధులనుండి తొలగించినవారిని వెంటనే తిరిగి విధులలోకి తీసుకోవాలన్నారు. 8 గంటల పనివిధానాన్ని అమలుపరిచి ఉద్యోగులపై ఉన్న పని ఒత్తిడిని తగ్గించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 350 వాహనాలు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ,ఇన్సూరెన్స్ లేకుండా కాలపరిమితి ముగిసినా వాటిని రెన్యూవల్ చేయకుండా ఆర్‌టిఒ రూల్స్‌కు వ్యతిరేకంగా తిప్పుతున్నారన్నారు. గత 4 నెలలు నుండి అత్యవసర ఇంజక్షన్‌లు,సిరెంజ్‌లు లేని పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే నిరవధిక సమ్మెలోకి వెళ్ళతామని హెచ్చరించారు. గౌరవ అధ్యక్షులు ఎవివి.నాగేశ్వరరావు,కోశాధికారి ఎమ్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రేపు సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశం

విశాలాంధ్ర-విజయవాడ: సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సమావేశం గురువారం ఉదయం 10 గంటలకు స్థానిక దాసరి భవన్‌లో జరుగుతుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సీహెచ్.కోటేశ్వర రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, కార్యదర్శివర్గ సభ్యులు జల్లి విల్సన్, జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.

దళిత వ్యతిరేకిగా జగన్ ప్రభుత్వం: స్వామి

విశాలాంధ్ర,విజయ వాడ (గాంధీనగర్) : దళిత ఓట్లుతో అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రాజ్యాంగ బద్దంగా ఎంతో కాలం నుండి కొనసాగుతున్నా పథకాలను రద్దు చేసి దళిత వ్యతిరేక ప్రభుత్వంగా నిలిచిందని నేషనల్ దళిత రాజకీయ పోరాట సమితి అధ్యక్షులు ఈ.బి స్వామి అరోపించారు. మంగళవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితులకు అందుతున్న సంక్షేమ పథకాలను రద్దు చేసిన ఇటువంటి దుర్మార్గమైన ప్రభుత్వం రాష్ట్ర చరిత్రలో ఎన్నడు చూడలేదని తక్షణం పథకాలను పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకాన్ని కొనసాగించాలని హైకోర్టు ఇచ్చి అదేశాలను కూడా ఉల్లఘించిందన్నారు. ఎస్సీ కార్పొరేషన్‌ను గత 3 సంవత్సరాలు నిర్వీర్య చేశారని తక్షణం కార్పొరేషన్ ద్వారా దళితులకు రుణాలను పునరుద్దించాలన్నారు. బి.ఆర్. అంబేద్కర్ విదేశీ విద్యకు కొనసాగించాలన్నారు. భూమి కొనుగోలు పథకం పునరుద్దించాల న్నారు. పీజీ విద్యార్థులకు జగన్ విద్యా దీవెన, వసతి దీవెన అందించాలి. 'ఎస్.సి. సబ్ ప్లాన్ నిధులు 30 వేల కోట్లను వేరే పథకాలకు మళ్లించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జగనన్న కాలనీ పేరుతో 11 వేల ఎకరాల దళితుల భూములను అసైన్డ్ భూములని ప్రభుత్వము తీసుకొన్నది ఆ భూములను దళితులకు తిరిగిచ్చేయాలన్నారు. అట్రాసిటీ కేసు లో 41 నోటీసులు ఇవ్వకుండా అరెస్ట్ చేయాలన్నారు.జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు 20 శాతం పెంచాలన్నారు. అర్హులైన అందరికి 200 యూనిట్ల విద్యుత్ సబ్సిడి కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రసంగి,పెద్దపల్లి స్వామి,కంచర్ల చిట్టిబాబు,తదితరులు పాల్గొన్నారు.

తెలుగు రాష్ట్రాల్లో 'వెసోస్' పారదర్శక సేవలు

విశాలాంధ్ర-విజయవాడ: తెలుగురాష్ట్రాలలోని విశ్వబ్రాహ్మణులకు విశ్వకర్మ ఎంప్లాయీస్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ (వెసోస్) ట్రస్టు పారదర్శకమైన సేవలందిస్తోందని వక్తలు ప్రశంసించారు.వెసోస్ ట్రస్టు రాష్ట్ర కార్యాలయాన్ని యనమలకు దురులో శ్రీనివాస ఛారిటీస్ ట్రస్ట్ అధ్వర్యంలోని విశ్వకర్మవిజ్ఞాన కేంద్రంలో ప్రారంభించారు. తొలుత విశ్వకర్మపతాకాన్ని ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘ గౌరవాధ్యక్షులు జవ్వాది కూర్మాచార్యులు ఆవిష్కరించారు. వెసోస్‌ట్రస్ట్ కార్యాలయాన్ని ధ్వన్యనుకరణ చక్రవర్తి భవిరి రవి ప్రారంభించగా, ఫౌండర్ చైర్మన్ బంగారుతాతారావు జ్యోతిప్రజ్వలన చేశారు. సభకు ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం కన్వీనర్ అప్పలభక్తుల శివకేశవరావు(శివశ్రీ) అధ్యక్షతవహించగా, ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పావులూరి హనుమంతరావు హాజరయ్యారు. వెసోస్ సంస్థ చైర్మన్ బంగారు తాతారావు, సంస్కృతాంధ్ర భాషా పండితులు తుమ్మోజు రామలక్ష్మణాచార్యులు, పటమట విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవాధ్యక్షులు అత్తలూరు పరబ్రహ్మం పటమట విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గురజాడ సురేష్, ప్రధాన కార్యదర్శి యలమర్తి నాగభూషణం, ఎన్టీఆర్ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షురాలు రంగు జయప్రద, విశ్వబ్రాహ్మణ ఉద్యోగ వ్యాపారుల సంఘం సభ్యులు కోడూరి రామకృష్ణ తదితరులు ప్రసంగించారు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి శనగపాటి జయలక్ష్మీ వందన సమర్పణ చేశారు.

కలెక్టరేట్‌లో ఓపెన్ డోర్ పాలసీకి శ్రీకారం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : కలెక్టర్ కార్యాలయం, క్యాంప్ కార్యాలయాల్లో మంగళవారం నుండి ఓపెన్ డోర్ పాలసీకి కలెక్టర్ ఎస్.డిల్లీరావు శ్రీకారం చుట్టారు. సామాన్య ప్రజలు, ఉద్యోగులు, ఇతర సిబ్బంది ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండానే నేరుగా కలెక్టర్‌ను కలిసే అవకాశాన్ని కల్పించారు. ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న స్పందనలో ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం జిల్లా స్థాయి అధికారులో ప్రజల అర్జీలను స్వీకరించే విధానాన్ని ప్రవేశపెట్టిన కలెక్టర్ రాష్ట్రంలో ఏజిల్లాలో లేని విధంగా తన కార్యాలయ తలుపులను బార్లా తెరచి ఉంచాలనే సహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు. ఓపెన్ డోర్ పాలసీ విధానం ద్వారా ఇప్పటివరకు అమల్లో ఉన్న స్లిప్‌లు, విజిటింగ్ కార్డులు, ముందుస్తు అనుమతి ద్వారా ప్రజలు జిల్లా కలెక్టర్, అధికారులను కలిసే విధానానికి నేటి నుండి ఆయన స్వస్తి పలికారు. రాష్ట్ర లేదా జిల్లా స్థాయి సమిక్ష సమావేశాలు లేదా ఇతర కార్యక్రమాలు ఉన్నప్పుడు మినహ ఇతర సమయాల్లో కలెక్టర్ తన సీట్‌లో ఉన్నప్పుడు ఎవరైనా, ఎప్పుడైనా ఆయన్ను కలిసే వాతావరణాన్ని కల్పించారు. ఈ తరహ విధానం రాష్ట్రంలోని మరి ఏ ఇతర జిల్లాలలో అమలు కావడం లేదు అత్యవసర పనులపై కలెక్టర్‌ను కలిసేందుకు కలెక్టరేట్ లేదా క్యాంప్ కార్యాలయానికి వచ్చే సందర్శకులకు సిబ్బంది ముందస్తు అనుమతి లేదని, సమయం లేదంటు చెప్పడంతో నిరాశతో వెనుతిరిగి వెళుతున్నారు. దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళితే పరిష్కారం అవుతుందనే ఆశతో తన వద్దకు వచ్చే ఏ ఒక్కరిని నిరాశ పరచకుండా ఇప్పటి వరకు జిల్లా కలెక్టర్ సాధ్యమైనంత వరకు ప్రజలను కలిసి ఓర్పుతో వారి సమస్యలను పరిష్కరిస్తూ ప్రజా కలెక్టర్‌గా పేరు తెచ్చుకున్నారు. ఓపెన్ డోర్ పాలసీ అమలు చేయడం ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు మరింత మార్గం సుమగం అవుతుందనే ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ప్రశ్నించిన వారిపై దాడా?
కృష్ణలంక పీఎస్ వద్ద ఉద్రిక్త వాతావరణం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : తమ సమస్యలు పరిష్కరించటంలేదని ప్రశ్నించిన ముస్లిం మహిళపై వైసీపీ మహిళా కార్యకర్తలు అమానుషంగా దాడిచేసి ఇంట్లో వస్తువులను ధ్వంసం చేసిన సంఘటన మంగళవారం నగరంలో సంచలనం కలిగించింది. పథకం ప్రకారం ముందుగా వెంట తెచ్చుకున్న కారాన్ని కళ్ళల్లో చల్లి ఓ కుటుంబంపై మూకుమ్మడి దాడికి పాల్పడ్డారు. సమస్యలు పట్టించుకోకపోగా అర్హులైన పేదలు సంక్షేమ పథకాలు ఇవ్వాలని అడుగుతుంటే వలెంటీర్ డబ్బులు అడుగుతోందని, వీటన్నింటిని ప్రశ్నించినందుకు గుణదలకు చెందిన వైసీపీ మహిళా గూండా కార్యక్తలు కృష్ణలంకలో దాడులు చేసి ప్రశ్నించినవారిపై పగతీర్చుకుంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వివరాల్లోకి వెళితే..కృష్ణలంక రాణిగారితోటలోని తారకరామానగర్‌లో గడపగడపకు వైసీపీ కార్యక్రమంలో భాగంగా సోమవారం షేక్ ఫాతియా అనే మహిళ స్థానిక కార్పొరేటర్ తంగిరాల రామిరెడ్డిని, తూర్పు నియోజక వర్గం వైసీపీ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ సక్షంలోనే తమ సమస్యలు పట్టించుకోవటంలేదని, మోసం చేస్తున్నావని, స్థానిక వలెంటీర్ శాంతిరెడ్డి పెన్షన్ అడిగిన, ఇళ్ళు అడిగినా, ఏ పని అడిగినా డబ్బులు డిమాండ్ చేస్తుందని తెలిపారు. దీంతో అక్కడ ఉన్న దేవినేని అవినాష్ మహిళను బుజ్జగించి సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అక్కడ నుంచి వెళ్ళిపోయారు. సమస్య సద్దు మణిగిందని బావించారు అందరు. అయితే వైసీపీ ప్రజాప్రతినిదులు పక్కా పథకంతో మహిళా కార్యకర్తలతో మంగళవారం దాడికి పూనుకున్నారు. తమను ప్రశ్నించిన మహిళ ఇంటి వద్దకు వెళ్ళి ఆమెతో వివాదానాకి దిగారు. అనతరం ఒక్కసారిగా వైసీపీ మహిళా కార్యకర్తలు గొడవకు దిగటంతో పాటు ముస్లిం మహిళ ఇంటి ముందు వస్తువులను ద్వసం చేయటం, వెంట తెచ్చుకున్న కారం చల్లి అమానుషంగా దాడికి పాల్పడ్డారు. తులసి, సుల్తాన అనే ఇరువురు మహిళలకు గాయాలయ్యాయి. ఇంతలో స్థానికంగా గడప గడపకు కార్యక్రమం భద్రతకు వచ్చిన పోలీసులో పాటు స్థానికులు పెద్ద ఎత్తున అక్కడికి రావటంతో దాడికి పాల్పడ్డ మహిళా కార్యకర్తలు అక్కడి నుంచి పరారయ్యారు. విషయం తెలుసుకున్న స్థానిక టీడీపీ నేతలుఅక్కడికి చేరుకున్నారు. అదే సమయంలో కృష్ణలంక సీఐ దుర్గారావు తన సిబ్బందితో అక్కడికి చేరుకుని దాడి చేసిన ప్రదేశాన్ని పరిశీలించి బాదితులను స్టేషన్‌కు తరలించారు. వైసీపీ మహిళా కార్యకర్తలు, బాధిత మహిళ షేక్ ఫాతిమ నుంచి పోలీసులు ఫిర్యాదులు తీసుకున్నారు.

ఫిష్ రిటైల్ అవులెట్ల ఏర్పాటుపై దృష్టి పెట్టండి



విశాలాంధ్ర- విజయవాడ (కృష్ణలంక) : జిల్లాలో ఫిష్ రిటైల్ అవులెట్ల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టి మత్స్య సంపదకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించి మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులను ఆదేశించారు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం అమల్లో భాగంగా మినిఫిష్ వెండింగ్ రిటైల్ అవుట్‌లెట్స్ ఏర్పాటుపై మంగళవారం గొల్లపూడి టీటీడీసీ భవన్‌లో కలెక్టర్, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్, మత్స్య, పరిశ్రమల శాఖాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకార కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయన్నారు. వీటిలో భాగంగా మత్స్యకారులు వాటిని సద్వినియోగం చేసుకుని తాజా మత్స్య సంపదను వినియోగదారులకు అందించి ఆర్థిక పరిపుష్టిని సాధించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో జగ్గయ్యపేట, తిరువూరు, విజయవాడ పరిధిలో 231 యూనిట్లు స్థాపించేందుకు లక్ష్యంగా నిర్ణయించిన వీటిలో 219 మంది లబ్దిదారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఇప్పటికే 131 మంది లబ్దిదారులు మినిఫిష్ వెండింగ్ రిటైల్ అవుట్‌లెట్లు ఏర్పాటుకు లబ్దిదారు చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించాలన్నారు. వీరిలో 75 మంది లబ్దిదారుల జాబితాను మంజూరుకు బ్యాంకులకు పంపించగా వీరిలో 16 మంది లబ్దిదారులకు బ్యాంకుల నుండి రుణాలు మంజూరయినట్లు తెలిపారు. మిగిలిన లబ్దిదారులకు త్వరితగతిన బ్యాంకుల నుండి రుణాలు మంజూరు చేయించి యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మత్స్య శాఖ అధికారులను ఆదేశించారు. మినీ ఫిష్ వెండింగ్ రిటైల్ అవుట్‌లెట్లు ప్రైవేట్ మార్కెట్ పోటీని తట్టుకుని వినియోగదారులకు నాణ్యమైన మత్స్య ఉత్పత్తులను అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఏర్పాటు చేయబోయే మినీ ఫిష్ వెండింగ్ రిటైల్ అవుట్‌లెట్లు పరిసర ప్రాంతాల్లో వినియోగదారుల అవసరాలను గుర్తించి తగిన విధంగా ఉత్పత్తులను అందుబాటులో ఉంచాలన్నారు. రూ.కోటి యూనిట్ ధరతో రాజరాజేశ్వరి పేటలో ఏర్పాటు చేయబోయే ఫిష రిటైల్ హబ్, రూ.50 లక్షలతో ఏర్పాటు చేయబోయే ఫిష్ రిటైల్ అవుట్‌లెట్లు, ఆర్‌టీసీ పాత బస్టాండ్, గొల్లపూడి డీఆర్‌డీఏ స్థలంలోను, తిరువూరు, ఎన్‌టీఆర్ ఆర్‌టీసీ బస్ కాంప్లెక్స్ వద్ద, రూ.20 లక్షలతో నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేయబోయే 14 లైవ్ ఫిష్ వెండింగ్ సెంటర్లు, రూ.10 లక్షలతో నగరంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేయబోయే 18 ఫిష్ కియోస్క్ నిర్మాణాలకు బ్యాంకుల నుండి రుణాల మంజూరు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి యూనిట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా మత్స్య శాఖాధికారి ఏ.నాగరాజా, డీఆర్‌డీఏ పీడీ కే.శ్రీనివాస్, ఎల్‌డీఎం పీ.కోటేశ్వరరావు, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ వై.వీరశేఖర్, మెప్మా పీడీ ఎస్ఎన్.విశాలాక్షి, ఏడీ సీహెచ్.చక్రాణి, ఎఫ్‌డీవోలు పీ.అఖిల, కే.నాగబద్ర, బీ.లెనిన్‌బాబు పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బందికి దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర, గంపలగూడెం: స్థానిక పంచాయతీ సిబ్బందికి నూతన సంవత్సరం , సంక్రాంతి ని పురస్కరించుకుని మంగళవారం నూతన దుస్తుల పంపిణీ చేశారు. సచివాలయంలోజరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోట. పుల్లమ్మ, గోగులమూడి. శ్రీనివాసరెడ్డి, తలపు రెడ్డి. వెంకటేశ్వర రెడ్డి, షేక్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పేద కుటుంబం ఆర్థికంగా ఎదగటమే ధ్యేయం

విశాలాంధ్ర, గంపలగూడెం: రాష్ట్రంలో ప్రతి ఒక కుటుంబం ఆర్థికంగా ఎదిగి అభివృద్ధి సాధించడమే సీఎం జగన్ ధ్యేయమని తిరువూరు శాసనసభ్యులు కొక్కిలిగడ్డ రక్షణ నిధి అన్నారు. కొత్తపల్లిలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందించే వివిధ రకాల సంక్షేమ పథకాలను వివరించారు. ఎన్నికల వాగ్దానాలను అమలు చేయడంలో సీఎం కృత నిశ్చయంతో పని చేస్తున్నారని ప్రతి ఒక్కరూ ఆయనకు అండదండగా నిలవాలని కోరారు. ఎంపీడీవో ఎర్రమల పిచ్చిరెడ్డి, తహసీల్దార్ జీ .బాలకృష్ణారెడ్డి, ఎంపీపీ గోగులమూడి శ్రీలక్ష్మి, సర్పంచ్ ఓగిరెడ్డి, చెరుకు నర్సారెడ్డి, గోగుల మూడి చెన్నకేశవరెడ్డి, చావా వెంకటేశ్వరరావు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

'ఉపాధి'పై సామాజిక తనిఖీ

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: మండలంలో 2019-20, 20-21 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి చేపట్టిన పనులపై మంగళవారం సంబంధితశాఖ ఉన్నతాధికారులు సామాజిక తనిఖీ గ్రామ సభను నిర్వహించారు. గ్రామాల్లో చేపట్టిన పనులు, అందుకు అయిన వ్యయం, పనుల్లో లోటుపాట్లపై విచారించారు. పలు లబ్ధిదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులు స్వీకరించి విచారణలు చేపట్టారు. మండలంలో 1,294 పనులను రూ.26,05,43,000ల వ్యయంతో చేపట్టామని ఈ సందర్భంగా తెలిపారు. వీటిలో చెరువుల పూడికతీత, రహదారి మార్జిన్లలో మొక్కలు నాటడం తదితర పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రాజక్టు డైరక్టర్ జె.సునీత, సహాయ ప్రాజక్టు డైరక్టర్ మున్నీ, ఎంపీడీఓ ఎస్.వెంకటరమణ, ఈవోఆర్డీ ఎం.ఝాన్సీరాణి, ఏపీఎం అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

'సిద్ధార్థ'లో సంక్రాంతి వేడుకలు

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: స్థానిక సిద్ధార్థ విద్యాసంస్థల ప్రాంగణంలో మంగళవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. భోగిమంటలు, విద్యార్థులకు భోగిపండ్లతో ఉత్సవం తదితర కార్యక్రమాలు చేపట్టారు. ప్రిన్సిపల్ రమణకుమార్, కరస్పాండెంట్ మేడా మోహనరావు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లులు చెల్లించండి

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: విద్యుత్ వినియోగదారులు బిల్లులను సకాలంలో చెల్లించాలని ఏఈ విజయభాస్కర్ కోరారు. స్థానిక విద్యుత్‌శాఖ కార్యాలయంలో బిల్లులను చెల్లించేందుకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయటంతోపాటు, మీసేవ, సెల్‌ఫోన్ ఆధారిత బిల్లుల నమోదును కూడా స్వీకరిస్తున్నామని ఆయన తెలిపారు. వినియోగదారులంతా సకాలంలో చెల్లించి, సహకరించాలని ఆయన కోరారు.

రేపు సంక్రాంతి ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈనెల 12వ తేదీన విస్సన్నపేటలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు ప్రజాసంఘాల నాయకులు తెలిపారు. ఆరోజు ఉదయం 10గంటలకు స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈ పోటీలు జరుగుతాయని వారు తెలిపారు. ఔత్సాహిక మహిళలు, యువత ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, సీఐటీయూ, రైతుసంఘాల ప్రతినిధులు తెలిపారు.

సంఘ వ్యతిరేక శక్తులపై చట్టపరమైన చర్యలు

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం మండల స్థాయి అధికారుల సమావేశం ఏర్పాటు చేశారు. తహసీల్దార్ కోట లక్ష్మి కళ్యాణి అధ్యక్షతన సంక్రాంతి పురస్కరించుకొని ఈ నెల 14, 15,16 , 17 తేదిలలో మండల పరిధిలో కోడి పందములు, గుండాట, పేకాట , జూదం, ఏర్పాట్లు చేస్తున్నారని సమాచారం రావడంతో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా సంబందిత గ్రామముల,పంచాయతీ కార్యాదర్సులు,గ్రామ' రెవిన్యూ అధికారులు, పశు సంవర్ధక శాఖ అధికారులకు మరియు పోలీసు శాఖ వారితో మీటింగ్ ఏర్పాటు చేశారు. ఆమె మాట్లాడుతూ మండలంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్ హెచ్ ఓ పెనుగంచిప్రోలు ,ఎంపీడీఓ, కార్యదర్శులు,గ్రామ రెవిన్యూ అధికారులు గ్రామ పశు సంవర్ధక అసిస్టెంట్లు మహిళ పోలీస్ లు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానా

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర వీధుల్లో జనావాసాల్లోకి వస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న పందుల నిర్వాహకులు, పశువుల యజమానులపై మొబైల్ కోర్టు న్యాయమూర్తి యు.రామ్మోహన్ రూ.9,690 జరిమానా విదిస్తూ తీర్పు వెల్లడించారు. ప్రతి వారం జరిగే మొబైల్ కోర్టులో భాగంగా కార్పొరేషన్ కోర్టు న్యాయమూర్తి యు.రామ్మోహన్ మంగళవారం సర్కిల్-2 కార్యాలయంలో మొబైల్ కోర్టును నిర్వహించారు. సర్కిల్-2 జోనల్ కమిషనర్-2 యు.సృజన, శానిటరీ ఇనస్పెక్టర్లు మున్సిపల్ కార్పొరేషన్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన 30 మందిపై కేసులు నమోదు చేసి వారిని న్యాయమూర్తి ముందు హాజరుపర్చారు. వీటిలో ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహింస్తున్నవారు, విచ్చలవిడిగా పశువులను రోడ్లుపైకి వదులుతున్నవారు, రోడ్లుపై చెత్త వేసే వారిపై నేరాల రుజువు కావటంతో న్యాయమూర్తి వారికి అపరాద రుసుం విదిస్తూ తీర్పు చెప్పారు. మరోసారి ఈ విధంగా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలను అమలు చేయాల్సిన భాద్యత మనందరిపై ఉందన్నారు. జోనల్ కమిషనర్-2 యు.సృజన, హెల్త్ ఆఫీసర్లు, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇనస్పెక్టర్లు, శానిటరీ సెక్రెటరీలు, అధికారులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HONOURABLE DISTRICT CONSUMER FORUM-II KRISHNA AT VIJAYAWADA
C.C.No. 100 OF 2019
Between :
Mangalapallai Hari Krishna Mohan - Complainant
And
1) Boda Nitya Nirmalamba
2) Boda Santhi
3) Meer Mohammad Mujahedullah - Opposite Parties
పై నెంబరు గల కన్స్యూమర్ కంప్లైంట్ నందు **1వ మరియు 2వ** ప్రతివాదులు అయిన మీకు పై కన్స్యూమర్ ఫోరమ్ వారి నుండి అనేకసార్లు నోటీసులు పంపించినను మీరు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసులను పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని **ది: 27-01-2023కి** వాయిదా వేసినారు. కావున ఆ రోజున **ఉ. గం.10-30 ని.లకు** పై కన్స్యూమర్ ఫోరమ్ వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల అక్షేపణలను తెలుపుకోగలరు. లేనిచో శ్రీ కన్స్యూమర్ ఫోరమ్ వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరు.
(శ్రీ కన్స్యూమర్ ఫోరమ్ వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 27-01-2023
జడ శ్రావణ్ కుమార్, వాది తరపు న్యాయవాది, 1st ఫ్లోర్, గాంధీనగర్, విజయవాడ, ఎన్టీఆర్ డిస్ట్రిక్ట్.

దివ్యాంగులకు లయన్స్ క్లబ్ ఆసరా

విశాలాంధ్ర-విజయవాడ: వాంబేకాలనీ సి-బ్లాక్‌లో నివాసం ఉంటున్న గోగుల రాజు కుటుంబానికి లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ సుప్రీం వారు ఆసరాగా నిలిచారు. రాజు అతని భార్య అనిత ఇద్దరు అంధులు వీరికి ఒక బాబు, 8నెలల పాప ఉన్నారు. పాప తీవ్రమైన అనారోగ్యానికి గురైయింది. బిక్షాటన చేసుకుని జీవిస్తున్న వీరికి పాపకు వైద్యం చేయించలేని దీనస్థితిలో ఉన్నారు. వీరి గురించి తెలుసుకున్న సీపీఐ 60వ డివిజన్ కార్యదర్శి వారి దీనస్థితిని జిల్లా అధికారులకు తెలియజేశారు. దీంతో ఆంధ్ర హాస్పటల్ వైద్యులు పాపను పరీక్షించి గుండెకు రంధ్రఉందని గుర్తించారు. చిన్నారికి ఉచితంగా చికిత్సను అందించేందుకు ముందుకు వచ్చారు. అదే విధంగా లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ సుప్రీం సభ్యులు పి.సుజాత, పద్మాలయ, పి.ప్రియశ్రీదత్తలు వారు 'మాతృదేవోభవ' ఆశ్రమం నుంచి ప్రతిరోజు ఉదయం అల్పాహారం, రెండుపూట భోజనం అందించేలా ఏర్పాటు చేశారు. అలాగే వీరికి అవసరమైన దుస్తులు అందిచేందుకు ముందు వచ్చారు. తమ స్థితిని గుర్తించి దాతల సహకారం అందించటం, వైద్యులు పాపకు ఉచితంగా వైద్యం చేసేందుకు ప్రయత్నం చేసి తమకు అండగా ఉంటున్న రామరాజుకు దివ్యాంగులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రామారాజు మాట్లాడుతూ రాజు కుటుంబానికి ఆధార్‌కార్డు, రేషన్ కార్డు, ఇల్లు మంజూరు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రసన్నాంజనేయుడికి విశేష పూజలు

విశాలాంధ్ర, అవనిగడ్డ : లక్ష్మీనారాయణ దేవస్థాన ఆవరణలో గల సువర్చల సహిత ప్రసనాంజనేయ స్వామికి విశేష పూజలు అర్చనలు నిర్వహించి స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. దనుర్మాస ఉత్సవాలలో భాగంగా మంగళవారం ఆలయ అర్చకులు దివి నరసింహామూర్తి ఆద్వర్యంలో స్వామి వారికి వేకువజామునే ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహాంచారు. స్వామి వారికి సింధూరార్చన, నాగవల్లి అర్చనలు నిర్వహించగా భక్తులు సామూహికంగా హనుమాన్ చాలీసా పారయనం చేశారు. భక్తులు పెద్ద ఎత్తున వచ్చి స్వామి వారిని దర్శించుకుని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

అంగన్‌వాడీకి భూమి పూజ

విశాలాంధ్ర , పెదపారుపూడి: మండలంలోని రావులపాడు గ్రామంలో 5 లక్షలు రూపాయలతో రీ మోడలింగ్ చేసిన పంచాయతీ కార్యాలయాన్ని గ్రామ సర్పంచ్ గోళ్ళ సోమేశ్వరరావు ఆధ్వర్యంలో పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ మంగళవారం ప్రారంభించారు. అలాగే రూ 16.5 లక్షలతో అంగనవాడి భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల బ్రోచర్ను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న కాలంలో ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకం అందే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రణాళిక తయారు చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, ఎంపీడీవో టి. సీతామహాలక్ష్మి, తహసిల్దార్ వి. నాగభూషణం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

50 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం

విశాలాంధ్ర-తిరువూరు: స్థానిక రాజపేటలోని రైస్ మిల్లులో అక్రమంగా నిల్వచేసిన 50 క్వింటాళ్ళ రేషన్ బియ్యాన్ని పౌరసరఫరాల అధికారులు మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. పీడీఎస్ డిప్యూటీ తహసిల్దార్ శ్వేత తెలిపిన వివరాల ప్రకారం రైస్ మిల్లులో అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ చేసినట్లు అందిన సమాచారం మేరకు దాడి నిర్వహించామని, అందుకు బాధ్యులైన రాజు ,హరికృష్ణ అనే వ్యక్తులపై 6-ఏ సెక్షన్ కింద కేసు నమోదు చేశామని తెలిపారు.

ఆచార, సంప్రదాయాలు మరవద్దు

విశాలాంధ్ర-నరసరావుపేట: ఆధునిక సమాజంలో ఎన్ని మార్పులు వచ్చిన భారతీయ ఆచార సాంప్రదా యాలను, పండుగలను మర్చిపోకూడదని, ముఖ్యం గా తెలగువారి సంప్రదాయ పండుగగా గుర్తింపు పొందిన సంక్రాంతి పండుగను పల్లెల నుంచి పట్ట ణాల వరకు ప్రతిఒక్కరూ ఆడంబరంగా జరుపుకో వాలని పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి సతీమణి ఉమాదేవి అన్నారు. మంగళవారం కార్యాలయం ఆవరణలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సతీమణి ఉమాదేవి, జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ సతీమణి భాగ్య మహాలక్ష్మి, రెడ్‌క్రాస్ సొసైటీ మేనే జింగ్ కమిటీ సభ్యురాలు డాక్టర్ సుజన ముఖ్యఅతిథిలుగా పాల్గొని మహిళా కానిస్టేబుల్స్, పోలీసుల కుటుంబ సభ్యులకు ముగ్గులపోటీలు నిర్వ హించారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో పని చేస్తున్న మహిళా పోలీసులు, పోలీస్ సిబ్బంది సతీ మణులు సచివాలయం మహిళా పోలీసులు ఈ పోటిలలో పెద్దఎత్తున పాల్గొని రంగవల్లులు తీర్చిది ద్దారు. న్యాయ నిర్ణేతలు రంగవల్లులను ఈ పోటీలలో ఉత్తమంగా ఎంపిక చేశారు. మొదటి బహుమతిగా దుర్గి కానిస్టేబుల్ సాంబశివరావు సతీమణి ఎల్.శివ దుర్గ, ద్వితీయ బహుమతి నెకరికల్లు కానిస్టేబుల్ సతీమణి సుజాత, తృతీయ బహుమతిగా కానిస్టేబుల్ విజయ్‌కుమార్ సతీమణి సౌజన్యలు ఎంపికయ్యారు. విజేతలకు నగదు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ సతీమణి ఉమాదేవి మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన పల్నాడు జిల్లాలో పోలీస్ శాఖ తరపున సంక్రాంతి వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ రామచంద్ర రాజు, డీఎస్పీ చిన్ని కృష్ణ, తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో బసవన్నల గంగిరెద్దుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

విద్యుత్ సమస్యలపై ముఖాముఖి

విశాలాంధ్ర-శావల్యాపురం : ప్రజల వద్దకు మన ప్రభుత్వంలో భాగంగా విద్యుత్ సమస్యలపై జిల్లా విద్యుత్ వినియోగదారులతో ముఖాముఖి కార్యక్ర మాన్ని నిర్వహించనున్నట్లు డీఈఈ భవనం వెంకటేశ్వరరెడ్డి మంగళవారం తెలిపారు. విద్యుత్ వినియోగంలో వినియోగదారులకు తలెత్తిన సమస్యల పరిష్కారానికి అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 12న ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ పద్మా జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా విద్యుత్ వినియోగదారులతో ముఖాముఖి ఏర్పాటు చేశారని వెల్లడించారు.

స్వయం సహాయక సభ్యులు బలోపేతం కావాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులు ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు పారిశ్రామిక వేత్తలగా ఎదిగి మహిళా సాధికారత దిశగా జిల్లా సమాఖ్య చురుకైన పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. గొల్లపూడి టీడీడీసీ భవన్‌లోని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా సమాఖ్య తొలి సమావేశానికి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, వైఎస్ఆర్ క్రాంతి పదం ద్వారా వైఎస్సార్ పెన్షన్ కానుక, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ సున్నావడ్డీ శ్రీనిధి, వైఎస్సార్ భీమా, బ్యాంక్ లింకేజ్, జగనన్న తోడు పథకాలను అమలు చేస్తున్నారన్నారు. మహిళా సాధికారత దిశగా జిల్లా సమాఖ్య చురుకైన పాత్ర పోషించాలని మండల, గ్రామ సమాఖ్య సమావేశాల్లో పథకాలపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు.

స్వయం సహాయక సంఘాల్లోని ప్రతీ మహిళా పారిశ్రామిక వేత్తగా ఎదగాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. వైఎస్ఆర్ భీమా పథకంపై పూర్తి స్థాయిలో అవగాహన ఉండాలని, ముఖ్యంగా సహజ మరణం, పాక్షిక, శాశ్వత అంగవైకల్యం అర్హతలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. భీమా పథకంపై ప్రతి 15 రోజులకు ఒకసారి తప్పని సరిగా సమావేశం నిర్వహించాలన్నారు. స్థానిక మార్కెట్ పరిస్థితులు, వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా పరిశ్రమలను స్థాపించి ఆర్థిక పరిపుష్టి కావాలన్నారు. ఆదాయం లభించే విధంగా పరిశ్రమల స్థాపన, తీసుకున్న రుణాలను బ్యాంకులకు తిరిగి చెల్లించే విధంగా స్వయ సహాయక సంఘాల సభ్యులు ఉండాలన్నారు. జిల్లాలోని స్వయం సహాయక సంఘాల్లోని 21,584 మందికి గృహ నిర్మాణ పట్టాలు మంజూరు చేయగా, వీరిలో 12,785 మంది లబ్దిదారులకు బ్యాంక్ రుణాలను మంజూరయ్యాయని, రుణాలు పొందిన లబ్ధిదారులు గృహ నిర్మాణాలను పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లాలో 25 వేల 749 స్వయం సహాయక సంఘాలుండగా వీటిలో 2.65 లక్షల మంది సభ్యులున్నారని, ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 1,450 స్వయం సహాయక సంఘాలకు రూ.614 కోట్లు బ్యాంక్ లింకేజ్ రుణాలు మంజూరు చేశామని డీఆర్‌డీఏ పీడీ కే.శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా డెయిరీ కేంద్రం ఏర్పాటు చేసుకునేందుకు జయశ్రీ స్వయం సహాయక సంఘానికి రూ.70 వేలు బ్యాంకు చెక్కును కలెక్టర్ అందజేశారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జీఎం వై.వీరశేఖర్, జిల్లా సమాఖ్య అధ్యక్షులు కే.సీత, కార్యదర్శి సరళారాణి, ఉపాధ్యాక్షులు శీరిష, ఏపీఎంలు, డీపీఎంలు పాల్గొన్నారు.

మన యువత -మన భవిత యువశక్తి ...

విశాలాంధ్ర, మచిలీపట్నం: జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లా రణస్థలం వేదికగా మచిలీపట్నం జనసేన పార్టీ కార్యాలయంలో ఇన్చార్జి బండిరామకృష్ణ ఆధ్వర్యంలో గోడ పత్రిక,కరపత్రాలను జనసేన పార్టీ నాయకులు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోజనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో జనవరి 12వ తేదీన జనసేనపార్టీ శ్రీకాకుళం జిల్లాలోని రణస్థలం వేదికగా ఉదయం 11 గంటలకు మన యువత మన భవిత యువశక్తి కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తారనీ, వాటికి సంబంధించిన కరపత్రాలను, గోడ పత్రికలను ఆవిష్కరించామని యువత భవిష్యత్తు అంధకారంలో పడిందని చదువులు పూర్తయిన ఉద్యోగ అవకాశాలు లేక కన్నవారిని పుట్టిన ఊరుని వదిలి పక్క రాష్ట్రాలకు వెళ్ళటం అత్యంత బాధాకరమని రాష్ట్రంలో ఉన్న యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సమక్షంలో యువ గళాన్ని వినిపించేటటువంటి కార్యక్రమాన్ని రాష్ట్ర జనసేన పార్టీ ఏర్పాటు చేసిందని యువకులు తమ మనోభావాలను వెల్లడించే అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని మచిలీపట్నం నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున యువత జన సైనికులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రామకృష్ణ పిలుపునిచ్చారు.

జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగం నానాటికి పెరిగిపోతుందని యువత భవిష్యత్తు పై దృష్టి సారించాల్సిన ప్రభుత్వాలు కేవలం హామీలకు మాత్రమే పరిమితమయ్యాయని నిరుద్యోగ సమస్య పరిష్కారం దిశగా ప్రభుత్వాలు పనిచేయకపోవడం యువతకు శాపంగా మారిందని ఆయన అన్నారు. శ్రీకాకుళంలో జిల్లాలో జరగబోయే యువగళం సభకు మచిలీపట్నం నియోజవర్గం నుండి పెద్ద ఎత్తున యువత సభలో పాల్గొని బందరు పోర్టు పేరుతో టిడిపి, వైసిపి ప్రభుత్వాలు యువతను మోసం చేసిన వైనాన్ని సభలో ఎండగట్టాలని బాలాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు, ఉపాధ్యక్షులు మహమ్మద్ సమీర్, డివిజన్ ఇన్చార్జిలు కర్రీ మహేష్, చింతలగుంట కొండ,ఈమని బాబు, వడ్డీ చిరంజీవి, బడేటి రమణ, ఊచాచంటి, జన్ను నాగరాజు, సాయన శివ, మైఖేల్, మణికంత, ముక్కు రంగమణి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యం మేరకు విధులు నిర్వహించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-ఫిరంగిపురం: సచివాలయ సిబ్బంది లక్ష్యం మేరకు విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఫిరంగిపురం మండలం అమీనాబాద్ -1 గ్రామ సచివాలయాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి సిబ్బందితో సమావేశమయ్యారు. పలు రికార్డులు, ఆన్లైన్ హాజరును పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశిం చిన విధంగా (ఎఫ్ఆర్ఎస్) ముఖ హాజరు యాప్‌ను డౌన్లోడ్ చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. సచివాల య పరిధిలో ఉన్న మొత్తం భూమి ఎన్ని ఎకరాలు, అందులో ప్రభుత్వ భూమి వాటి సర్వే నెంబర్లు, అసైన్డ్ భూమి, ఖాళీ స్థలాలు వంటి పూర్తి వివరాలు కలిగి ఉండాలన్నారు. శ్మశాన వాటికలు ఉన్నాయా? లేవా? లేకుంటే ఎంత మేరకు భూమి అవసరం వంటి వివరాలు అందుబాటులో ఉండాలన్నారు. జగనన్న గృహ నిర్మాణాల పురోగతిపై సమీక్షిస్తూ పట్టాలు ఇచ్చిన 69 గృహాలకు గాను బేస్మెంట్ లెవల్ వరకు నిర్మించిన 24 గృహాలకు ఫిల్లింగ్ కొరకు సమీపం నుండి మట్టిని సర ఫరా చేయాలన్నారు. ఈ మాసాంతానికి రూఫ్ లెవెల్ వరకు వాటి నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ఇంకనూ ప్రారంభించని మూడు గృహాలకు సంబంధించి లబ్ధిదారు లతో మాట్లాడి వెంటనే ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో 90 రోజుల్లో ఇంటి స్థలం కొరకు దరఖాస్తు పెట్టుకున్న వారికి అర్హత మేరకు కేటాయించేందుకు చర్యలు తీసుకోవాల న్నారు. పిల్లలకు మధ్యాహ్న భోజనం, గర్భిణీ మహిళలు, బాలింతలకు అందించే పౌష్టికాహారం సక్రమంగా అందించేలా చూడాలన్నారు. అనం తరం వేములూరిపాడు మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్‌ను కలెక్టర్ పరిశీలించి టాయిలెట్స్, తాగునీటి ప్లాంట్ మరమ్మతు పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఫిరంగిపురం తహశీల్దార్ పద్మనాభుడు, యంపీడీఓ అనురాధ, పంచాయితీ సెక్రటరీ కిషోర్ బాబు, మండల విద్యాధికారి సాల్మన్ రాజు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న భూ హక్కు పథకంపై సమీక్ష

విశాలాంధ్ర-నరసరావుపేట కలెక్టరేట్: పల్నాడు జిల్లాలో జగనన్న శాశ్వత భుహక్కు భూ రక్ష పథకం పనుల నిర్వహణ తీరుపై మంగళవారం ఎస్.ఆర్.శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి ఆర్డీవోలు, తహశీల్దార్లు, డిప్యూటీ తహశీ ల్దార్లతో కలెక్టర్ శివ శంకర్ లోతేటి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉదయం - సాయం త్రం రెండు సెషన్‌లుగా వర్క్ షాప్ నిర్వహించారు. ప్రధా నంగా భూమి హద్దులు కొలిచే విధానం, డ్రోన్ సర్వే విధానం, హద్దు రాళ్ల ఏర్పాటు, భూ రికార్డుల తయారీ, ఆన్ లైన్‌లో భూ హక్కుదారుల వివరాల నమోదు, సరి హద్దు సమస్యల పరిష్కారం, భూ హక్కు పత్రాల పంపిణీ వంటి పనులపై క్షేత్ర స్థాయిలో చేపడుతున్న పనులను జిల్లా అధికారులు తప్పనిసరిగా పరిశీలన చేయాలని, రీ విధానంపై అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. అంతకు ముందు ప్రభుత్వం ఆదేశించిన గ్రామాల్లో జరుగుతున్న పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో భూ సర్వే పనులు, వెనుక బడిన సర్వే పనులకు సంబంధించి వివరాలను సేక రించి, త్వరితగతిన పనులు పూర్తి చేయడానికి కలెక్టర్ పలు సూచనలు చేశారు. గ్రామం యూనిట్‌గా తీసుకొని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను అనుసరించి మిగతా జిల్లాల కన్నా భిన్నంగా భూముల రీ సర్వే విజయవం తంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సిబ్బంది తప్పని సరిగా విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జగనన్న శాశ్వత హక్కు భూ రక్ష కార్య క్రమంలో రీ సర్వే, ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం, 22 ఏ కేసుల పరిష్కారం, ఎస్.ఎల్.ఎ. నిర్వహణ, జి ఓ ఎ.ఎం.ఎస్. 197, చుక్కల భూముల సమస్య పరిష్కారం, సాదా బైనామా, మ్యుటేషన్ కార్యనిర్వహణ మరియు సరిచేసే పని విధాన నివేదిక, గత నెలలో భూ సంబంధిత ఆర్జీల తిరస్కరించటానికి గల కారణాలు తదితర అంశాలను వర్క్ షాప్‌లో అవగా హన కల్పించారు. ప్రతీ విభాగంపై పూర్తి స్థాయిలో లోతుగా అర్ధవంతమైన రీతిలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజే శారు. ముఖ్యంగా జగనన్న శాశ్వత భుహక్కు భూ రక్ష పనుల్లో ఎక్కడా జాప్యం లేకుండా పనులు జరిగేలా చర్యలు తీసుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, డి.ఆర్.ఓ వినా యకం, పులిచింతల ప్రాజెక్ట్ ప్రత్యేక కలెక్టర్ జి.వసంత బాబు, కలక్టరేట్ ఏ.ఓ అనిల్ కుమార్, రెవెన్యూ డివిజన్ అధికారులు, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-శావల్యాపురం: ఉపాధి హామీ పథకాన్ని గ్రామీణ ప్రాంతాల కూలీలంతా సద్వినియోగం చేసుకో వాలని జిల్లా ఉపాధి హామీ ప్రాజెక్టు డైరెక్టర్ గంగవరపు జోసఫ్ కుమార్ అన్నారు. శావల్యాపురం పంచాయతీ పరిధిలోని అజాదికా అమృత్ మహెూత్సవ్ కార్యక్ర మంలో జరుగుతున్న తాగునీటి చెరువు అభివృద్ధి పను లను మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయన వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. ఉపాధి కూలీలు తమకు వేతనం సకాలంలో పడటం లేదని పిడి దృష్టికి తీసుకు రాగా, సకాలంలో అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామంలో 700 మంది కూలీలకు 30 మంది హాజరు కావడంతో ఎపిఓపై ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇంచార్జీ ఇసిగా బాధ్యతలు నిర్వహిస్తున్న సుధాకర్ నెల రోజుల నుండి మండలాన్ని సందర్శించకపోవడంతో జిల్లా హెచ్‌ఆర్‌కి సమాచారం తెలిపి పది రోజుల వేతనం నిలుపుదల చేయాలని తెలిపారు. ఇంచార్జీలు తప్పని సరిగా మండలాలను రెండు రోజులు సందర్శించాలని లేని ఎడల వేతనం నిలుపుదల చేస్తామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 2022-23 ఆర్థిక సంవతరంలో 85 లక్షల పనిదినాలు కల్పించాల్సి ఉండగా 63 లక్షల పనిదినాలు పూర్తి అయ్యాయని, మరో 22 లక్షల పనిదినాలు మర్చి నెలాఖరులోపు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అమృత్ సరోవర్ ద్వార 75 తాగునీటి చెరువులను అభివృద్ధి చేసేందుకు లక్ష్యంగా పెట్టుకోగా 19 చెరువులు పూర్తి అయ్యాయని, మిగిలినవి ఆగష్టు 15 లోపు పూర్తి చేస్తామని తెలిపారు. కూలీల సంఖ్య పెంచే విధంగా ఉపాధి సిబ్బంది క్షేత్రసిబ్బంది చర్యలు చేపట్టాలన్నారు. ఏపీఓ ఎంపీవీ రాజు, టిఏ సుబ్బారావు, ఉపాధి హామీ సిబ్బంది గుప్తా, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్ ఆదేశించారు. ఇబ్రహీంపట్నం మండలంలో జూపూడి, గుంటుపల్లి-1, 2, వార్డు సచివాలయాలు, అంగన్‌వాడీ కేంద్రం, ఎంపీయుపీ పాఠశాలను జేసీ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి సచివాలయంలోని రికార్డులను పరిశీలించారు. సచివాలయ పరిధిలో ప్రజలు సమర్పించిన ఆర్జీలను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని వారి అవసరాలను తీర్చాలన్నారు. ఇబ్రహీంపట్నం మండలం ఈలప్రోలులో రైతులకు చెందిన ఎకరం 62 సెంట్ల భూ సేకరణ ప్రతి పాదనలో పూర్వాపరాలను జేసీ పరిశీలించారు. ఎన్.పోతవరంలో 22ఏ కేసుకు సంబంధించి వ్యక్తిగత పరిశీలన చేసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో ఎండీవో రామకృష్ణ నాయక్, తశీల్దార్ సూర్యారావు, మండల సర్వేయర్ భానుమంగేష్కర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అయ్యప్పల ఇరుముడి

విశాలాంధ్ర, పమిడిముక్కల: మండల పరిధిలోని లంక తోటలో నున్న శ్రీ గంగా పార్వతీ సమేత పాపవినాశ్వేర స్వామి ఆలయంలో అయ్యప్ప దీక్ష తీసుకుని 45 రోజులు సందర్భంగా మంగళవారం శ్రీ స్వామివారి సన్నిధిలో ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గురు స్వామి ఒక్కొక్కరికి ఇరుముడి కట్టి శబరిమలై ప్రయాణానికి సన్నాహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గూడూరు శివరామకృష్ణ సహకారం అందించారు.

ఘనంగా లక్ష్మీగణపతి హోమం

విశాలాంధ్ర - గుడివాడ : స్థానిక మెయిన్ రోడ్‌లో వేంచేసి ఉన్న శ్రీ విఘ్నేశ్వరస్వామి వారి దేవస్థానంలో సంకటహర చతుర్ధిని పురస్కరించుకొని మంగళవారం లక్ష్మి గణపతి హెూమాన్ని శాస్త్రుక్తంగా నిర్వహించారు. శ్రీ లక్ష్మి గణపతి హెూమాన్ని దేవస్థానం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, దేవస్థానం ఇఓ తదితరులు పాల్గొన్నారు.

సీఆర్ నగర్‌కు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలి

విశాలాంధ్ర-గుంటూరు : నగరంలోని సీఆర్ నగర్‌కు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి కోరారు. స్థానిక సీఆర్ నగర్‌లో మంగళవారం శాఖా కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మాల్యాద్రి మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా పేద, మధ్యతరగతికి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలు ఇక్కడ నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తు న్నారని అన్నారు. సీపీఐ సాగించిన పోరాటాల ఫలితంగా సీఆర్ నగర్‌కు డోర్ నెంబర్లు, ఓట్లు, మరుగుదొడ్లు సాధించుకున్నామని గుర్తుచేశారు. ప్రధాన రహదారికి ఎంపీ గల్లా జయదేవ్ హయాంలో శంకుస్థాపన చేశా రని, కానీ నేటికి పూర్తి చేయలేదన్నారు. దీనిపై గుంటూరు నగరపాలక సంస్థ పాలకవర్గం దృష్టి సారించాలని కోరారు. సీఆర్ నగర్‌లో మరిన్ని సౌకర్యాల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీపీఐ నాయకులు నూతలపాటి వెంకటేశ్వరరావు, దేవానాయక్, బోసు బాబు, మేరీ పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కృషి చేయాలి

విశాలాంధ్ర-గుంటూ రు : ప్రభుత్వ విద్యా రంగ అభివృద్ధికి, విద్యా ర్థుల అభ్యున్న తికి ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘా లు సమిష్టిగా కృషి చేయాలని కాకుమాను మండల పరిషత్ అధ్యక్షులు రామినేని శ్రీనివాసరావు సూచించారు. ఎస్టీయూ కాకుమాను మండల శాఖ ఆధ్వర్యంలో కాకుమాను ఎంపీపీ రామనేని శ్రీనివాసరావు, ఎంపీడీవో శరత్ బాబులను మంగళవారం కలసి నూతన సంవత్సర, ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారికి నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ, స్టిక్కర్ క్యాలెండర్, పాకెట్ క్యాలెండర్, జీవోల పుస్తకం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్టీయూ గుంటూరు జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు మాట్లాడుతూ రాష్ట్రోపాధ్యాయ సంఘం హక్కులు, బాధ్యతలను రెండు కళ్ళుగా భావించి ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతూనే, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా కార్యదర్శి మద్దిరాల వెంకటేశ్వర్లు, కాకుమాను మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జొన్నకూటి సుబ్బారావు, కాంద్ర సద్గుణరావు పాల్గొన్నారు.

కృష్ణా నదిలోకి చేప పిల్లల విడుదల

విశాలాంధ్ర-తాడేపల్లి : మత్స్యకార శాఖ వారు నిర్వహించిన చేప పిల్లలను కృష్ణా నదిలో వదిలే కార్యక్రమానికి ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆర్కే, గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల రెడ్డి మంగళవారం హాజరయ్యారు. ప్రకాశం బ్యారేజ్ కృష్ణా నది వద్ద సుమారు ఎనిమిది లక్షలు చేప పిల్లలను కృష్ణ నదిలో విడుదల చేసే కార్యక్రమానికి గుంటూరు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆర్కే హాజరై చేప పిల్లలను కృష్ణా నదిలోకి విడుదల చేశారు. అనంతరం మత్స్యకారులకు సబ్సిడీ ద్వారా ద్విచక్ర వాహనాలను అందించారు.

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తే ఇంటికే: అఖిలపక్షం

విశాలాంధ్ర-వినుకొండ: రాజ్యాంగం కల్పించిన హక్కులను కాల రాస్తూ, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ పౌర హక్కులకు భంగం కలిగిస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు ఇంటిదారి పట్టించే రోజులు వచ్చాయని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, టీడీపీ జిల్లా నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు, జనసేన జిల్లా నాయకులు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు హనుమంత రెడ్డి అన్నారు. జీవో నెంబర్ ఒకటిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నియోజకవర్గ స్థాయి అఖిలపక్ష రాజకీయ పార్టీల నిరసన ర్యాలీ వినుకొండ పట్టణంలో జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం భారత దేశ పౌరులపై అక్రమంగా ప్రయోగించిన పోలీసు యాక్ట్ 1861ని జగన్ ప్రభుత్వం జీవో నెంబర్ వన్‌గా తెచ్చారని, బూజు పట్టిన చెత్త చట్టాన్ని ఈనాడు రాష్ట్ర ప్రజలపై ప్రయోగించడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని కాల రాస్తే ప్రజలు తిరగబడతారని ఆరోజు దగ్గర పడిందని వారు అన్నారు. ఈ జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్దగల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన ర్యాలీగా బయలుదేరి శివయ్య స్తూపం సెంటర్ మీదుగా తహశీల్దార్ కార్యాలయానికి చేరుకొని ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, టిడిపి పట్టణ అధ్యక్షులు పీవీ సురేష్ పర్యవేక్షించారు. పల్ల మీసాల దాసయ్య, దాసరి కోటేశ్వరరావు, వీరగంధం ప్రశాంత్, బత్తుల, నాగార్జున, గోవిందరాజులు, మక్కెనకొండలు, ఆర్కే నాయుడు,ఉలవలపూడి రాము, బూదాల సాగర్, పిన్నిబోయిన వెంకటేశ్వర్లు, పవన్ కుమార్, ఆర్.వందనం పాల్గొన్నారు.